
వివరాలు మెయిన్‌లో

మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 02 ఏప్రిల్, 2026 | పేజీలు : 07

# రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి

## సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఫ్లైఓవర్ నుంచి ఈదులగూడ చౌరస్తా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించిన పట్టణాభివృద్ధికి తోడ్పడాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఫ్లై ఓవర్ దగ్గర నుంచి ఈదులగూడ చౌరస్తా వరకు మొత్తం 17 విగ్రహాలు ఉన్నాయని, పట్టణ రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఆ విగ్రహాలన్నింటిని తొలగించి వేరే దగ్గర ఏర్పాటు చేసి పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఆలోచన చేసిందని, ప్రజాసంఘాలు, కుల, రాజకీయ పార్టీలు స్వచ్ఛదంగా ఈనెల 15లోపు తమ అభిప్రాయాలను తెలియచేయాలన్నారు. అదేవిధంగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఫుట్‌పాత్‌లపై ఎవరైనా వ్యాపార బండ్లు, తోపుడుబండ్లు పెట్టినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 10.30గంటల తరువాత షాపులు తప్పకుండా మూసి వేయాలని, హైవేలపై రాత్రి 12.30గంటల తరువాత హోటల్స్ కూడా మూసివేయడం జరుగుతుందని, కేవలం టీస్టాల్స్ మాత్రమే నిర్వహించడానికి అనుమతి ఉందని, యువత ఎవరైనా బైక్‌లకు సైలెన్సర్ లేకుండా శబ్ధాలు చేసుకుంటూ తిరిగినట్లయితే చర్యలు తప్పవన్నారు. మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి పట్టణంలోని సాగర్ రోడ్డు నుంచి ఈదులగూడ చౌరస్తా వరకు 17విగ్రహాలు ఉన్నాయని వాటిని తొలగించి ఒక ప్రత్యేక స్థలంలో ఏర్పాటు చేసి పర్యాట కేంద్రంగా పట్టణాన్ని తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. టాకా రోడ్డు చర్చి రోడ్డు ప్రైవేట్ ఆసుపత్రి రోడ్స్ అన్ని కూడా 40 ఫీట్ల వరకు విస్తరించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎంపీ రఘువీర్ రెడ్డిల సహకారంతో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. సమావేశంలో డీఈ వెంకన్న, టీపీఎస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐకి ప్రజలు చేయూతనివ్వాలి



## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న సిపిఐ పార్టీకి ప్రజలు అండగా నిలిచి విరాళాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ఆయన పట్టణంలోని పిఎస్ఆర్ సెంటర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, రోడ్లు, ఇతర సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐకి ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని స్థానికంగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పట్టణంలోని 36, 21 వార్డుల్లో దుకాణదారుల వద్దకు వెళ్ళి పార్టీకి విరాళాలు ఇవ్వాలని పార్టీ నాయకులు కోరడంతో దుకాణదారులు స్పందించి స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె ఫయాజ్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, మహిళా సమైక్య నియోజక వర్గ అధ్యక్షురాలు దేశగాని హేమలత, పట్టణ కార్యవర్గ సభ్యులు పెంద్ర కృష్ణ, మైనార్టీ నాయకులు ఎండి పాషా, యువజన సమైక్య పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.



# విధులకు హాజరుకాని వైద్యులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ చిన్నా నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు సమయానికి విధులకు హాజరు కాకపోవడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా వైద్యులు అందుబాటు లేకపోవడం వల్ల రోగుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ కొందరు వైద్యులు విధులను నిర్లక్ష్యం చేస్తూ తమ సొంత హాస్పిటల్స్ నడిపిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే గైరాజర్ వైద్యులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రుల వైద్య సిబ్బంది హాజరు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నారాయణపురం మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విప్లవ కుమార్, సుధాకర్, రాములు, బిక్షపతి యాదయ్య, ఏఐవైఎఫ్ కన్వీనర్ మనోహర్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభల నిర్వహణపై అవగాహన

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి

**ప్రజాపక్షం/నకిరేకల్ (కట్టంగూర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి సూచించారు.బుధవారం కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సభల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో సభలను సక్రమంగా నిర్వహించి ప్రజల సమస్యలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి.సతీష్ కుమార్,ఎంపిడిఓ పి.జ్ఞాన ప్రకాష్ రావు,మండల అధికారులు పుష్పలత,కె. స్వరూప రాణి,కడెం రామ్మోహన్,కట్టెబోయిన పెద్దయ్య,వడ్లకొండ అశోక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అనసూయమ్మ జీవితం ఆదర్శం

ప్రజాపక్షం/గరిడేపల్లి: వీర వనిత మేదరమెట్ల అనసూయమ్మ జీవితం అందరికి ఆదర్శమని సిపిఎం నాయకులు పొరెపల్లి శేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం భర్త సీతారామయ్య అడుగుజాడల్లో నడుస్తూ తన పోరాటపటిమను చాటిన వీర వనిత అనసూయమ్మ అని అన్నారు. అనంతరం అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల సైదయ్య, ఎస్‌కె యాకుబ్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దోసపాటి సుధాకర్, వెంకటేశ్వర్లు, నందిపాటి మట్టయ్య పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పనిచేస్తా



ప్రజాపక్షం/గరిడేపల్లి: గ్రామాభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని సర్పంచ్ చెన్నగాని సాంబయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ప్రజలకు తాగునీటి అవసరాల సౌకర్యం మెరుగుపర్చేందుకు బోరింగ్‌కు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేసవిలో తాగునీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, కాంగ్రెస్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రాము, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి కొరత తీర్చిన సర్పంచ్



ప్రజాపక్షం/చివ్వెంల : మండలంలోని బద్యతండలో ప్రజల నీటి సమస్యను గ్రహించి గ్రామ సర్పంచ్ బానోత్ సైదా నాయక్ అధికారుల నిర్లక్ష్యాన్ని పక్కన పెట్టి తానే స్వయంగా ట్యాంకర్లను తెప్పించి ప్రతి ఇంటికి నీళ్ళు అందించారు. దీంతో తండావాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి గ్రామంలో ఉన్న సర్పంచులు ఈ విధంగా ముందుకు వచ్చి గ్రామాలలో నీటి సమస్యలను తీర్చాలని పలువురు కోరుతున్నారు. అధికార యంత్రాంగం స్పందించక పోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి చెందుతున్నారు.

## సిసిరోడ్ల నిర్మాణానికి శ్రీకారం

ప్రజాపక్షం/డిండి; డిండి మండలం పెద్దతండా గ్రామ పంచాయితీలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం గ్రామ సర్పంచ్ కాట్రావత్ చిట్టెమ్మ శంకర్ నాయక్ వార్డు సభ్యులతో కలిసి సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత నిస్తూ అండగా నిలిచిన ఎంఎల్‌ఏ బాలునాయక్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో 8వ వార్డు సభ్యులు బాలు, 3వ వార్డు సభ్యులు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు జలగం సత్యం గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ముదిరెడ్డి గోపాల్‌రెడ్డి, దేవత్ కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా వెన్న శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పోల్వాయి వెంకన్న, పిడమర్తి నాగేశ్వరి, మాదాసు విజయరాణి, దొంతుల ఉమ, దూగుంట్ల పద్మ, కోశాధికారిగా పొనుగంటి గిరీష్, సహాయ కార్యదర్శులుగా బానోతు జాను నాయక్, అయితగాని మల్లయ్య గౌడ్, జలగం లోకేష్, సారగండ్ల కోటేష్, పిల్లలమర్రి రాజు, సోమగాని వేణు, సంయుక్త కార్యదర్శులుగా ఆకుల మారయ్య గౌడ్, రావర్తి జానయ్య గౌడ్, రాచకొండ నగేష్, పట్టేటి సాయికుమార్, వెన్నమల్ల కళావతి, మరిపడగ చంద్రకళ, ఏర్పుల మణిలను ప్రకటించారు. ఈ సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టిబి రహిత సమాజమే లక్ష్యం



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : టిబి రహిత సమాజమే లక్ష్యంగా ఇటువంటి శిభిరాలు దోహదపడతాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమూల్య నిమ్మల అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యుపిహెచ్‌సి అంబేద్కర్‌నగర్ నందు ఆయుష్మాన్ ఆరోగ్య శిభిరంతోపాటు క్షయవ్యాధి (టిబి) నిర్ధారణ కోసం ఎక్స్‌రే క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి లక్షణాలు ఉన్న రోగులకు చాతీ ఎక్స్‌రేలు నిర్వహించగా, అనుమానిత రోగుల నుంచి కఫం నమునాలను సేకరించి పరీక్షలకు పంపించారు. క్యాంప్‌ను 17వ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి, 35వ వార్డు కౌన్సిలర్ శ్రీవిద్య కరుణాకర్‌లు సందర్శించి రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. టిబి వ్యాధిని ముందస్తుగా గుర్తించి నివారించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నీళ్ళు విడుదల చేయాలని వినతి

ప్రజాపక్షం/తుంగతుర్తి : ఏప్రిల్ నెలాఖరు వరకు ఎస్ఆర్ఎస్‌పి నీళ్ళు విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మండల తహశీల్దార్‌కు బుధవారం మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్‌పి జలాలు ఈనెల 3వ తారీకు వరకే చివరి విడత నీటి విడుదల పూర్తి అవుతుందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించడం వల్ల తుంగతుర్తి మండలంలో రెండు వేల ఎకరాల వరి పంట ఎండిపోతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నీటి విడుదల ఆలస్యంగా విడుదల చేయడం వలన రైతులు లేటుగా నాట్లు వేశారని, వాటిని కాపాడేవిధంగా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ



అధికారులు స్పందించకుంటే ప్రజాపాలన సమావేశాల్లో రైతాంగం ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, రమేష్, తడకమళ్ళ రవికుమార్, సోమనర్సయ్య, మాతంగి కర్ణాకర్, వెంకటయ్య, వెంకటేష్, సాయికిరణ్, రాంబాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ లభిస్తుందని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కోర్టుల సముదాయంలో సూర్యాపేట మునిసిపల్ వైస్ చైర్మన్ ఎండి. షఫీఉల్లాతో కలిసి మార్చి 30న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుపరిచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35వేల మంది న్యాయవాదులలో 100 మంది వివిధ రకాల కక్షలు, కార్పన్యాలు, వివాదాల మూలంగా భౌతికదాడులలో గాయపడడం, చంపబడినట్లు వివరించారు. కక్షిదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే న్యాయవాదులపై కేసులు పెట్టడం, భౌతిక దాడులకు పాల్పడి అంతమొందించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాసరావు, వసంత సత్యనారాయణ పిళ్లై యాదవ్, కోణం రాఘురామయ్య, నర్సయ్య, ఫరుదుద్దీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ప్రజాపక్షం/మోతె : మండలంలోని అన్నారిగూడెం పాఠశాలలో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎమ్మెల్యేగా, కలెక్టర్‌గా, డిఇఓగా, యంఇఓగా, ఎస్ఎంసి చైర్మన్‌గా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా ఒక్క రోజు విధులు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొర్ర రాములు, ఉపాధ్యాయులు తీగల మధుసూదన్, బ్రహ్మయ్య, కొర్ర భగ్గులాల్, మిర్యాల శంకర్, సంధ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఓటర్ సవరణ సర్వేలో బిఆర్ఎస్ వార్డు ఇన్‌ఛార్జ్‌లు పాల్గొనాలి

ప్రజాపక్షం/కోదాడ: ప్రభుత్వం చేపట్టిన ఓటర్ సవరణ సర్వేలో బిఆర్ఎస్ వార్డు ఇన్‌ఛార్జిలు, నాయకులు పాల్గొన్నాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వార్డుల్లో చనిపోయిన వారి ఓట్లను, డబుల్ నమోదైన ఓట్లను బిఆర్ఎస్ నాయకులు బాధ్యతగా తీసుకుని తొలగింప చేయాలన్నారు. వార్డు ఇన్‌ఛార్జిలకు అవార్డులను ఓటర్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్ జాబితా సవరణలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ చీమ నరేష్, అల్వాల వెంకట్, సాధిక్, షేక్ కరీమ్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య, ఎండి మజహర్, వీరరాజు, దస్తగిరి, ఆషీఫ్,వీరచారి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని శబరినగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామికి ఉత్తర నక్షత్రం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృత అభిషేకంతోపాటు, ప్రత్యేక అలంకరణలు చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు బెలిదె శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, అన్న వితరణ దాతలు లింగయ్య గౌడ్ నీలమ్మ పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు పిఆర్‌టియు ఘన సన్మానం



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డిని పిఆర్‌టియు మండల, జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. అంతకుముందే మండల విద్యాధికారి నకిరేకంటి రవి నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం తహశీల్దార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంద్యాల వినోద్ కుమార్, నల్ల శ్రీనివాస్, అల్లాడి సత్యనారాయణ, చందా సైదిరెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక అక్రమార్కులపై చర్యలు



ప్రజాపక్షం/మోతె : మండలంలోని కొత్తగూడెం గ్రామంలో చాకలి వాగులో అక్రమంగా ఇసుక తొవ్వకాలు చేపట్టిన ట్రాక్టర్ యజమానులను గుర్తించినట్లు ఆర్‌డిఓ మాధవరావు చెప్పారు. కొత్తగూడెం గ్రామానికి చెందిన 8 మంది ట్రాక్టర్ యజమానులను బైండోవర్ చేయాలని తహశీల్దార్ యం. వెంకన్నను ఆదేశించారు. వాగులోకి వాహనాలు వెళ్ళకుండా కందకాల తవ్వకాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రూ.26వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** అంగన్‌వాడీ సమస్యలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పరిష్కరించాలని, వారి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఎస్‌కె యాకుబ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను,చట్టాలను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యం, వెంకన్న, అంజమ్మ, సరిత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, పదవి విరమణ తరువాత శేష జీవితం సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని ఎంఈవో ధర్మానాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మాకమల్ల కాంతయ్య పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంతయ్య గత 29 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా చేశారని అన్నారు. సెకండ్ గ్రేడ్ టీచర్‌గా దేవరకొండ డివిజన్‌లో పనిచేసి ఇటీవల పదోన్నతిపై ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ వచ్చి వారి సేవలను అందించారని అన్నారు. అనంతరం ఆయనను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, ముంతాజ్‌బేగం, తాపురియా, సంతోష్, అనితజ్యోతి, ధనలక్ష్మీ, అశ్విని, స్పందన, బేబిరాణి, వినోద, జానయ్య, మీనా, జంగయ్య, లక్ష్మయ్య, స్వామి, భవాని, శాంతాబాయి, రేణుక, తనుజ, సీమ, నసీన్, పేరయ్య, మంగమ్మ, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్‌కార్డు రద్దవుతుందనే ప్రచారంపై ప్రభుత్వం స్పందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ధనకి, పేద, మధ్య తరగతి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తున్నారని కాని ప్రస్తుతం ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారి రేషన్‌కార్డులు రద్దవుతాయని ప్రచారం జోరుగా సాగుతుందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని బీసీ జేఏసీ రాష్ట్ర జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ ఆదాయం ఎక్కువ లేకున్నా మధ్య తరగతి ప్రజలు వ్యక్తిగత రుణాల కోసం ఇంటి రుణాల కోసం ఐటి రిటర్న్స్ దాఖలు చేస్తున్నారని, ఇలా మూడు సంవత్సరాల ఐటి రిటర్న్స్ దాఖలు చేసిన వారికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగత రుణాలు గాని ఇంటి లోన్లు ఇస్తున్నారని అన్నారు. ఏదైనా పరిహారం పొందాలన్నా ఏదైనా వ్యక్తిగత ఇన్నులు అమ్మాలన్నా ఐటి రిటర్న్స్ అనేవి తప్పనిసరి అయ్యాయని అన్నారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ఆలోచన ఉంటే వెంటనే విరమించుకోవాలని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి



**ప్రజాపక్షం/మునగాల:** దేశవ్యాప్త కార్మిక వర్గంపై నరేంద్రమోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరు ప్రతిఘటించాల్సిన అవసరం ఉందనిసిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం అన్నారు. కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం మండల కమిటి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సర్వీస్‌రోడ్డుపై నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్‌డే నిరసన వ్యక్తం చేస్తూ రాస్తా రోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, నాగుల మహేష్, దుస్సా కరుణాకర్, అనంతుల నాగలింగం, జి.శివ, నగేష్, తోకల సతీష్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# జలవిద్యుత్ కేంద్రం వద్ద కార్మికుల ధర్నా



**ప్రజాపక్షం/చింతలపాలెం :** విద్యుత్ ఆర్టిజన్, అన్‌మాన్డ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పులిచింతల జలవిద్యుత్ కేంద్రం వద్ద కార్మికులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దశాబ్దాలుగా విద్యుత్ సంస్థలకు సేవలు అందిస్తున్న కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో కమిటి ఇచ్చిన సమ్మె కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 8న ఉదయం 9 గంటల నుండి నిరవధికంగా కరెంటోళ్ల సమ్మె చేపడతామని ప్రభుత్వానికి, యాజమాన్యానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి నాయకులు, పెద్దఎత్తున ఆర్టిసన్, అన్‌మాన్డ్, పీస్‌రేట్ కార్మికులు, గుజ్జుల నాగార్జున రెడ్డి, ఎల్. గోవింద నాయక్, అబ్దుల్ హమీద్ షేక్, అంజిరెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ను డిస్మిస్ చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థినిలకు కడుపునిండా భోజనం పెట్టని దామరచర్ల బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను డిస్మిస్ చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ దామరచర్ల బీసీ బాలికల గురుకులంలో విద్యార్థినిలు భోజనం రెండవసారి పెట్టాలని అడిగితే విచక్షణరహితంగా తిట్టి మోకాళ్లపై కూర్చొబెట్టి రాక్షసానందం పొందుతున్న ప్రిన్సిపాల్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్‌పై గతంలో అనేక ఆరోపణలు రాగా చర్యలు తీసుకోవాలని సెక్రటరీకి విన్నవించుకున్నా పట్టించుకోలేదని అన్నారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోని ఆర్‌సివోను సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమంలో జక్క నాగేశ్వర్‌రావు, కొర్రపిడత సురేష్, పట్టేటి రమేష్, ఎర్రబెల్లి గంగాధర్, ఉపేందర్, రమరాజు, నరేష్, శంకర్ పాల్గొన్నారు.

## 8, 9 శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఈనెల 8, 9 తేదీలలో మండల కేంద్రంలోని మల్లు స్వరాజ్యం స్మారక భవనంలో జరుగు సిపిఎం తుంగతుర్తి నియోజక వర్గం శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొలిశెట్టి యాదగిరి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలును ప్రారంభించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు పూర్తిగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు చెరుకు ఏకలక్ష్మి , మట్టిపెల్లి సైదులు, పులుసు సత్యం, వజ్జ శ్రీనివాస్, దేవరకొండ యాదగిరి పాల్గొన్నారు.

# 30 ఏళ్ల నాటి బోరింగ్ తొలగింపుపై ఆగ్రహం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని దుబ్బా తండ గ్రామ పంచాయితీలో గత 30 ఏళ్లుగా ప్రజల దాహార్తిని తీరుస్తున్న బోరింగ్‌ను అనుకోని కారణాల నెపంతో తొలగించడంపై తండావాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు దశాబ్దాలుగా నమ్మకమైన నీటి వనరుగా ఉన్న బోరింగ్‌ను తొలగించడం వల్ల గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే పంచాయితీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని, తక్షణమే బోరింగ్‌ను పునఃప్రారంభించి తమ దాహార్తిని తీర్చాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య భాస్కర్, మాజీ సర్పంచ్ నరహరి, నూనావత్ సైదా, హనుమా నాయక్, బాలు, బిక్కు పాల్గొన్నారు

ఎంపిడిఓ జానయ్య వివరణ...

ఈ సమస్యపై ఎంపిడిఓ జానయ్యను వివరణ కోరగా బోరింగ్ తొలగింపు అంశం తమ దృష్టికి రాలేదని, అతి త్వరలోనే ఈ సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి అన్నారు. బుధవారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సూర్యాపేట జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి వేముల శ్రవణ్ కళాబృందంచే ఆట పాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అశోక్, వెన్నెల నాగరాజు, ఈర్ల సైదులు, చల్లా లక్ష్మి, మేడిపల్లి వేణు, వంటెపాక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పడిపూజ

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం, అయ్యప్ప స్వామి పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా కూచిపూడి తండ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం కోదాడ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలు, పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు రవి స్వామి, బొలిశెట్టి కృష్ణయ్య, బత్తిని కృష్ణ, వంగవీటి నాగరాజు, గాలి శ్రీనివాస్ నాయుడు, స్వామి పుల్లయ్య, బత్తిని నాగేశ్వరరావు, మహాలక్ష్మయ్య, భక్తులు పాల్గొన్నారు.



# పేటలో చికెన్ సెంటర్ల బంద్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కార్పోరేట్ పౌల్ట్రీ యజమానులు సిండికేట్‌గా మారి, టెండర్లకు చిన్న దుకాణాలకు ఇచ్చే మార్జిన్‌ను తగ్గించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ సూర్యాపేట పట్టణ చికెన్ షాప్‌లు బంద్ పెట్టి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి. తిరుమల్ రెడ్డి, సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.కె. అఫ్జల్ మాట్లాడుతూ రోజుకో విధంగా చికెన్ ధర నిర్ణయించడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. వినియోగదారుల చేత మాటలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పౌల్ట్రీ యజమానులతో ప్రభుత్వం చర్చలు జరిపి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ పౌల్ట్రీఫాంలు తమ బాధను అర్థం చేసుకొని గతంలో ఇచ్చిన మాదిరిగానే మార్జిన్ ఇచ్చి వ్యాపారాలు సజావుగా సాగేలా సహకరించాలన్నారు. వినియోగదారులు కూడా జరుగుతున్న పరిణామాలను, చికెన్ దుకాణాల యజమానులు ఎదుర్కొంటున్న పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వివిరెడ్డి, సైదులు, కిరణ్ రెడ్డి, ఎజాజ్, ఇంతియాజ్, మణికంఠ, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. బడిబయట ఉన్న విద్యార్థులను గుర్తించడం వారిని పాఠశాలల్లో చేర్పించడం ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళే విద్యార్థుల తల్లిదండ్రులని కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపే విధంగా డోర్ టు డోర్ సర్వే నిర్వహించారు. పభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దార్ రాజశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి నకరికంటి రవి, ఎస్ఐ గోపికృష్ణ, గ్రామ సర్పంచ్ ఒగ్గు రవిలు కోరారు.

# రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడిగా చంద్రశేఖర్

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన ఏలే చంద్రశేఖర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు రాష్ట్ర నాయకులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర బిజెపి నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ బిజెపి మండల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# అయ్యప్ప స్వామి జన్మోత్సవం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లిలోని అయ్యప్ప భక్త సమాజం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో బుధవారం గణపతి హోమం సర్వాభిషేకాలు పల్లకి సేవ పడి పూజ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేష్, వైస్ చైర్మన్ కొయ్యడ రజనీ శ్రీనివాస్, ట్రస్ట్ శాశ్వత అధ్యక్షులు రాపోలు రామచంద్రం, టై అండ్ డై మాజీ అధ్యక్షుడు భారత లవ కుమార్ ధర్మకర్తలు శివ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన మరియు జనాభా గణన,ఇండ్ల బ్లాక్ ల గురించి ఎంపీడీవో ఏ.రాములు సమావేశం నిర్వహించారు.గురువారం జరగాల్సిన ప్రజాపాలన, గ్రామసభలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ.రాములు,తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,ఎంపీఓ రావుఫ్ అలీ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారం పంపిణీ

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : అయ్యప్ప జన్మ నక్షత్రంను పురస్కరించుకొని పట్టణంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి ఆధ్వర్యంలో అనాధలకు, ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం అయ్యప్ప స్వామి ఉత్తర పాల్గొన నక్షత్రంలో జన్మించిన సందర్భంగా అల్పాహారం పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రంగు స్వాతి, సాయి ప్రీతి, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# నేడు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పర్యటన

ప్రజాపక్షం/ ఆత్మకూరు (ఎం) : ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్య గారు గురువారం ఆత్మకూరు మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఉదయం 9:00 గంటలకు మొరిపిరాల గ్రామం నుండి తన పర్యటనను ప్రారంభిస్తారు. అక్కడ మహిళా భవనానికి శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న అనంతరం సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తారు. అలాగే పోలిమరాజుల బావి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ప్లాంట్ను ప్రారంభిస్తారు. అనంతరం 10:00 గంటలకు మోదుగు గుంట గ్రామంలో మహిళా భవన శంకుస్థాపన, సిసిరోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11:00 గంటలకు సింగారం గ్రామానికి చేరుకుని సీసీ రోడ్డును ప్రారంభించి, మహిళా భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఇదే గ్రామంలో నిర్వహించనున్న ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకోనున్నారు. మధ్యాహ్నం 12:00 గంటలకు కాల్వపల్లిలో మహిళా భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. మధ్యాహ్నం 1:00 గంటలకు సర్వేపల్లి గ్రామంలో నిర్వహించే హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం, మహిళా భవనం మరియు సీసీ రోడ్డు ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. 2:00 గంటలకు రాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించి, అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. చివరగా మధ్యాహ్నం 3:00 గంటలకు ఉప్పలపాడు గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని తన పర్యటనను ముగిస్తారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌కు 'విశ్వ సేవా రత్న' పురస్కార ప్రదానం




ప్రజాపక్షం/భువనగిరి : హైదరాబాద్‌లోని విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పరభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ 'విశ్వ సేవా రత్న' బిరుదును అందుకున్నారు. విద్యా, వైద్య, కళా, సాహిత్య మరియు సేవా రంగాలలో విశేష కృషి చేసిన వారికి అందించే ఈ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్, జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న విశ్వకర్మలను వారు అభినందించారు. భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ సుదీర్ఘ కాలంగా అందిస్తున్న సామాజిక సేవలను గుర్తించి, ఆమెకు ఈ 'విశ్వ సేవా రత్న' బిరుదును ప్రదానం చేస్తూ రాష్ట్ర విశ్వకర్మల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజా సేవలో ఆమె చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

# అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు మండల వ్యాప్తంగా అంబేద్కర్ వాదులు బుధవారం రోజున స్థానిక రహదారి బంగ్లాలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ కన్వీనర్ గా బొడ్డు సురేందర్ రావు, కో కన్వీనర్ గా నాగటి ఉపేందర్, సోషల్ మీడియా కన్వీనర్ గా ఎర్ర నరేష్ లతో పాటుగా కమిటీ సభ్యులుగా మరో 13 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అన్ని గ్రామాల నుండి అంబేద్కర్ అభిమానులను సమీకరణ చేసి, మండల కేంద్రంలో భారీ ర్యాలీతో జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. నూతన కమిటీ సభ్యులుగా నల్ల స్వామి, నోముల చిరంజీవి,కంచి మధుసూదన్,కోళ్ల రామకృష్ణ,కక్కిరేణి విజయ్‌కుమార్,భాషమల్ల సంతోష్, గాదె నరేందర్,నకిరేకంటి నరేందర్, బొడ్డు శంకర్, లక్ష్మణ్,నకిరికంటి మొగులయ్య, బలుగూరి అంజయ్య, ఏలూరి రవి, ఎన్నిక కావడం జరిగింది.

# చట్టపరమైన చర్యలు తీసుకుంటా



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : అసత్య ప్రచారంతో వ్యక్తిగత పరువుతీస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత వాసుదేవ్ తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు అప్పజెప్పిన 12, 13వ వార్డుల ఇన్చార్జి పదవితో బాధ్యతతో సమర్థ వంతంగా పని చేసి ఆ వార్డు కౌన్సిలర్లను గెలిపించానని గుర్తుచేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తనపై అసంబద్ధ దురుద్దేశపూర్వకంగా నిందారోపణలు చేస్తూ తనను సస్పెండ్ చేసిన దానిని ఖండిస్తూ మంగళవారం చేనేత సహకార సంఘంలో ఆయన ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు వార్డుల కౌన్సిలర్ల ఓటమికి తనే కారణమని ఆరోపిస్తూ వ్యక్తిగత ఇమేజ్ ను దెబ్బతీస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ఓడిపోయిన కౌన్సిలర్ అభ్యర్థులు తక్షణమే తప్పుడు ప్రచారాన్ని నిలిపివేయాలని, లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. గంజి అంజయ్య సూరిపల్లి శ్రీనివాస్ సీత చక్రపాణి ముఖ్య నాయకులు ఆయన వెంట ఉన్నారు.



# బిఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీల నియామకం

ప్రజాపక్షం/తుర్కపల్లి : ఓటర్ లిస్టులో ఉన్న సవరణలు,సమస్యలను పరిష్కరించే ప్రక్రియలో భాగంగా తుర్కపల్లి మండలంలో ఆయాగ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీలను నియమించారు. అందులో భాగంగా వెంకటాపురం గ్రామం బూత్ స్థాయి కమిటీ అధ్యక్షునిగా వేముల మధు,దత్తాయపల్లి గ్రామంలో కొండం బాలరాజు గౌడ్, ద్యానబోయిన మల్లేష్, వేల్పుపల్లిలో దోమటిక శ్రీశైలం, ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎర్ర రాజు, బూరుగు నరేష్, ఎన్టీ బండల్ గ్రామంలో లింగాల బాలేష్, వీరారెడ్డి పల్లిలో కొంతం వెంకటేష్, ఎయ్యంల పాండు, గంధమల్ల గ్రామంలో నాగాయపల్లి యాదగిరి,దేశబోయిన కనకయ్య,మాడిశెట్టి సురేందర్ లు బూత్ స్థాయి కమిటీ అధ్యక్షులుగా నియామకయ్యారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీందర్ గౌడ్, సాగర్ల పరమేష్ యాదవ్,గుంటి శ్రీశైలం యాదవ్,బూరుగు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు పెద్దపీట



ప్రజాపక్షం/కోదాడ: మహిళ సంఘాల బలోపేతానికి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని 19,26 వార్డులలో ఇందిర మహిళ శక్తి పథకం కింద మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళ సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరం మల్లీశ్వరి, కౌన్సిలర్లు కోటిరెడ్డి, నెహానాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు, ముంద్ర రామారావు, దరావత్ హజీనాయక్, పోటు రంగారావు, బాగ్దాద్, బాజాన్, యాదగిరి రావు, ఖాదర్, నాగేశ్వరారావు పాల్గొన్నారు.

# సర్పంచులకు సన్మానం



ప్రజాపక్షం/రామన్నపేట: రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి,ఉప సర్పంచ్ తీరుపాల ఐలయ్య, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ళ రామకృష్ణలను సన్మానించారు. ఈ సందర్భంగా సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్‌లు మాట్లాడుతూ సాధన సమితి కార్యక్రమాలలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కార్యదర్శి గడ్డం యాదగిరి, ఎర్ర శేఖర్, బత్తుల సత్తయ్య, నకిరెకంటి నరేష్, పెండెం రవీందర్, విజయభాస్కర్, దండుగుల రాములు,నరేందర్,బోయపల్లి మల్లేశం,అంబాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపురంలో బడిబాట

ప్రజాపక్షం/చింతలపాలెం : మండలంలోని గుడిమల్కాపురం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోల్నేడి నర్సమ్మ శ్రీనివాసరావు మాట్లాడుతూ బడిఈడు పిల్లల్ని బడికి పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అధ్యాపకులు చాలా ఉన్నత చదువు చదివి, కాంపిటీషన్ పరీక్షలు రాసి, టీచర్‌గా పనిచేయగల నైపుణ్యం ఉన్న అధ్యాపకులని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొండ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు, పాఠశాల టీచర్స్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## జర్నలిస్ట్ కుటుంబానికి సాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన జె న్యూస్ సీనియర్ జర్నలిస్టు తల్లాడ చందన్ కుమారుడు హయాన్ చంద్ర ఆటిజం సమస్యతో బాధపడుతుండగా అతనికి వైద్య ఖర్చులకు గాను జిల్లా ఎస్‌పి కె నరసింహ రూ.15వేల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలోనే కాకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో సూర్యాపేట పోలీసులు ముందంజలో ఉంటారని అన్నారు. బాబు హయాన్ చంద్ర త్వరగా కోలుకొని అందరి పిల్లల్లాగా ఆడుకుంటూ ఉండేవిధంగా మారి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## బాలికలు వ్యాక్సిన్ తప్పనిసరి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** పదిహేనేళ్లు నిండిన, 14వ, 15వ పుట్టినరోజు జరుపుకుంటున్న బాలికలు తప్పనిసరిగా హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వలన బాలికలు గర్భాశయ క్యాన్సర్ బారినపడకుండా నివారిస్తుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వలన ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వేస్తారన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం చైర్మన్‌గా సర్పంచ్



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలోని మొదటి, రెండవ అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయనను చైర్మన్‌గా ఎన్నుకోగా, సభ్యులుగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, హెల్త్ డిపార్టుమెంట్ సిబ్బంది, అంగన్‌వాడీ తల్లులను చేర్చారు. మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మను చైర్మన్‌గా ఎన్నుకున్నారు. గ్రామ పెద్దలు కందుల సుందర మోలేశ్వరరెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, జంగాల పుల్లయ్య, షేక్ పంతుల జానీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పట్టాలు మంజూరు చేయాలని వినతి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని న్యూబంజార హిల్స్ తండలో పేద ప్రజలు ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం గ్రామ సర్పంచ్ ధరావత్ కవిత రవీందర్ ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. చిన్నగారకుంట తండ సర్పంచ్ ధరావత్ వసంత శ్రీను ఆధ్వర్యంలో నూతన తహాశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



# వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ బిడ్డల బాధ్యత



**ప్రజాపక్షం/చండూరు:** సమాజంలో పేదలను గుర్తించి ప్రతి నెల 30 మందికి నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని చండూరు ఆర్‌డిఓ శ్రీదేవిపేర్కొన్నారు.పట్టణంలోని గాంధీజీ విద్యాసంస్థల ప్రాంగణంలో గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ 28వ నెల కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ చాలా మందికి ఆర్థిక స్తోమత ఉన్నా,దానం చేసే గుణం కొద్దిమందికే ఉంటుందని చెప్పారు. ఒకసారి కాదు,నిరంతరం 28 నెలలుగా సేవలు కొనసాగించడం విశేషమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు రూ.9 లక్షల విలువైన నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. త్వరలో వాటర్ ట్యాంక్ సెంటర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య,బుషిపాక యాదగిరి,బోడ విజయ్, బోడ సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు..!



**ప్రజాపక్షం/హాలియా:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాన్ని గుర్తించి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నట్లు హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.బుధవారం ఆలియా మున్సిపాలిటీలు వార్డు సభ అవగాహన సమావేశం కౌన్సిలర్లతో కలిపి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని అమలు చేసుకునేలా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.దీనితోపాటు సంక్షేమ పథకాలు నిర్వహణ తీరుపై కూడా అభిప్రాయ సేకరణ చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు, రైతులకు ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని గుర్తించి సమస్య పరిష్కారం అయ్యేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో కమిషనర్ రవీందర్ రెడ్డి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గణపతి హోమం, స్వామికి అభిషేకాలు, అలంకరణ



**ప్రజాపక్షం /భువనగిరి:** అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైనటువంటి ఉత్తర నక్షత్రం అయ్యప్ప స్వామివారి పుట్టినరోజు సందర్భంగా భువనగిరిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం 6 గంటలకు గణపతి హోమం అయ్యప్ప స్వామికి అభిషేకాలు అలంకరణ సత్యనారాయణ స్వామి వారి యొక్క వ్రత కార్యక్రమం సత్యనారాయణ స్వామి యొక్క మూలవిరాట్ , అయ్యప్ప స్వామి యొక్క ఉత్సవమూర్తులు భక్తులకు కూడా ప్రాణవట్టంలో పెట్టి సత్యనారాయణ స్వామి అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేక కార్యక్రమం తర్వాత మూర్తుల అలంకరణ మరియు అష్టోత్తరం, అర్చన కార్యక్రమం తర్వాత సత్యనారాయణ స్వామివారి కథ, అయ్యప్పస్వామివారి పడిపూజ కార్యక్రమం నిత్య పూజ దాతలకు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంక రెడ్డి సుమారు 200 మంది భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అయితా రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిడ్డి సత్యం, ట్రెజరర్ శ్యాంఘటాని, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింత రవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటి మల్ల రాములు పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో గంజాయి నిందితుల అరెస్ట్

### కలకత్తా నుండి మాదాపూర్‌కి గంజాయి సరఫరా

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** అక్రమంగా గంజాయిని కలిగి ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు, అయిదుగురు వ్యక్తులను తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ తన సిబ్బందితో కలిసి యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి దగ్గర అయిదుగురు అనుమానిత నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వద్ద సుమారు 200 గ్రాముల గంజాయి లభించిందని, సదరు నిందుతులు అట్టి గంజాయిని కలకత్తా నుండి కొనగోలు చేసి మాదాపూర్ కి తరలించి అమ్ముతున్నారని పోలీసులు తెలిపారు.నిందితులు మాదాపూర్ గ్రామానికి చెందిన A1 ఒగ్గు బాబు, A2) జూకంటి సత్యం, A3 ఒగ్గు నవీన్ కుమార్, A4 జూకంటి శివ కుమార్, A5 బొమ్మలరామారం మండలం వాలుతాండ ధీరావత్ దేవేందర్ లను అరెస్ట్ చేసి వారి వద్దనుంచి 200 గ్రాముల గంజాయి, ఫ్యాషన్ మోటార్ సైకిల్, 4 మొబైలు ఫోన్లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తుర్కపల్లి ఎస్సై మాట్లాడుతూ గంజాయి తాగేవారి పట్ల, అమ్మేవారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని,యువత గంజాయి కి దూరంగా ఉండాలని, లేని యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ అక్షాంశ్ యాదవ్, డిఎస్పీ పి.శ్రీనివాస్ నాయుడు, సిఐ ఎం.శంకర్ పర్యవేక్షణలో గంజాయి నిందితులను పట్టుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు.





## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రహ్మణపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం 2లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘం సభ్యులు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొనగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో స్వపరిపాలనకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ టీచర్ మరియు సిబ్బంది పిల్లలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. అంగన్‌వాడీ స్వపరిపాలన దినోత్సవంలో గ్రామసర్పంచ్‌గా దొంతరబోయిన వేదాన్ష్, అంగన్‌వాడీ టీచర్‌గా బాకీ అన్విత, ఏఎన్ఎంగా ఆరాధ్య, ఆయమ్మగా ఆద్విత, ఆశగా నిహారిక లు పాత్రలను పోషించారు.

## సర్వ మత ప్రార్ధనలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలో బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యుద్ధాన్ని ఆపండి...ప్రపంచ శాంతిని కాపాడండి అంటూ సర్వమత ప్రార్ధనలు పండితులు కృష్ణమూర్తి, మొహమ్మద్ అబ్దుల్ జబ్బార్, పాస్టర్ ప్రవీణ్‌లు వారి వారి మతానుసారంగా ప్రపంచ శాంతిని కోరుతూ ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయెల్ మరియు ఇరాన్‌ల మధ్య యుద్ధం జరగడం వల్ల ప్రపంచ శాంతికి భంగం కలుగుతుందని, ప్రపంచశాంతినిక కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పార్లమెంట్ ద్వారా ఐక్యరాజ్య సమితికి ప్రపంచ శాంతి దృష్ట్యా యుద్ధాన్ని ఆపే దిశలో చర్చలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సామాజికి వేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, రంజాన్‌బేగ్, వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాంసింగ్, శివ, బిక్షమయ్య, రజాక్, శ్రీను పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లిలోని శ్రీ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ప్రారంభించారు.శాశ్వత చందాదారుల ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన. ఈ కార్యక్రమంలో మార్కండేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ భోగ విష్ణు భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ ఉపాధ్యక్షులు భారత వెంకటేష్ కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాద్, బోనగిరి యాదగిరి, భారత బాలయ్య, భారత గిరివాసు, గురం కృష్ణ, సూరేపల్లి శ్రీనివాస్, అంకం మురళి, గంజి కృష్ణ, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. చలివేంద్రం ద్వారా మంచి నీరు మున్సిపాలిటీ ప్రజలు వ్యాపారస్తులు టూరిస్టర్స్ సద్వినియోగించుకావాలని కోరారు.

## గ్రామ సభలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా గురువారం గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు మండల ఎంపిడివో చంఢీరాణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలకు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ సభలను విజ

# నేడు మున్సిపల్ వార్డు, గ్రామాల్లో గ్రామ సభలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేడు పోచంపల్లి మున్సిపాలిటీలో వార్డు సభలు, మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ సభలు నేడు నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ కమిషనర్ అంజన్ రెడ్డి మండల అభివృద్ధి అధికారి భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ఆయా వార్డు గ్రామసభలలో అభివృద్ధి,నిధులు, వివిధ సంక్షేమ పథకాలు వివిధ సమస్యలు పరిష్కారాలు పరిపాలన అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ వార్డు సభలలో కౌన్సిలర్లు ,గ్రామ సభలలో సర్పంచులు అధ్యక్షులుగా వ్యవహరించినున్నారు. ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు కార్యదర్శులు, వార్డు అధికారులు అధికార సిబ్బంది ప్రజలు పాల్గొంటారు.

# విష్ణుకు మాతృవియోగం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు యాట విష్ణు మాతృమూర్తి అనారోగ్యంతో మరణించడంతో వారి పార్థివదేహానికి పూల మాలవేసి సిపిఎం నాయకులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, సత్యం, తరిగొప్పుల వెంకటరెడ్డి, నకిరేకంటి రాము, కుందూరు వెంకటేశ్వర్లు, బోల్లా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జీ నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని మర్రిచెట్టు తండా నుండి బుడ్డ తండా వరకు వాగుపై నూతనంగా రూ. 1కోటి70లక్షలతో నిర్మించబోయే బ్రిడ్జి పనులు జరిగే స్థలాన్ని పరిశీలనకు ట్రైబల్ వెల్ఫేర్ చీఫ్ ఇంజనీర్ బాలు, ఎస్ఈ హేమలత, ఈఈ సత్యానందం, డిఈ నిత్యానంద స్వామి, ఏఈ నవీన్‌లు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మైనంపల్లి సర్పంచ్ రాంసింగ్, దుబ్బతండా సర్పంచ్ కొండల్, మర్రిచెట్టుతండా సర్పంచ్ గీత, మాజీ ఎంపిటిసి సీత్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పర్యటన

**ప్రజాపక్షం/తిప్పర్తి:** మండల కేంద్రంలో నేడు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ సభకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారు.ఈనేపథ్యంలో గ్రామసభ ఏర్పాట్లను నల్లగొండ ఆర్‌డిఓ అశోక్ రెడ్డి బుధవారం పరిశీలించారు.గ్రామ సభ నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. తహసీల్దార్ రామకృష్ణ,ఎంపీడీవో జానయ్య, ఆర్ఐ ప్రసాద్ రెడ్డి,గ్రామ సెక్రటరీ నరసింహస్వామిలు ఉన్నారు.



# ఎంజీయూ హాస్టల్ విద్యార్థులతో విసి ముఖాముఖి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం వసతి గృహాల విద్యార్థులతో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ బుధవారం ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను నేరుగా చర్చించే ప్రజాస్వామిక వాతావరణం విశ్వవిద్యాలయంలో ఉందని, సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే స్పందిస్తామని ఆయన తెలిపారు.మెస్సుల నిర్వహణలో పారదర్శకత కోసం లైసెన్స్ ఉన్న సంస్థల నుంచే సరుకులు కొనుగోలు చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని సూచించారు.ఆహార భద్రత ప్రమాణాలు పాటిస్తూ సరైన జీఎస్టీ బిల్లులతోనే కొనుగోళ్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేష్,కామర్స్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి,సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వసంత, ఇంజనీరింగ్ ఆచార్య రేఖ,హాస్టల్ వార్డెన్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం ప్రోత్సాహించాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో చేనేత శాలువాతో సత్కరించి గాంధీ విగ్రహం అందజేశారు.రైతు దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆల్బమ్‌ను మర్యాదపూర్వకంగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఆర్గానిక్ పద్ధతులపై అవగాహన కల్పించి, గోఆధారిత వ్యవసాయానికి ప్రభుత్వం అండగానిలవాలని కోరారు.తెలంగాణలో గాంధీజీ ఎత్తైన విగ్రహ నిర్మాణానికి మద్దతుగా ప్రతి నియోజకవర్గం నుంచి 1156 విగ్రహాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఈకార్యక్రమంలో పాముల అశోక్ ముదిరాజ్,ఎర్ర శంభు లింగారెడ్డి,పుచ్చకాయల వెంకటరెడ్డి,మారుపాక నరసయ్య,కన్నయ్య,శివకోటి ఆంజనేయులు,ఝాన్సీ రాణి,జివ్వగూడెం సర్పంచ్ చింత అనిల్, నార్కట్‌పల్లి సర్పంచ్ భరత్,పి.గోవర్ధన్ రెడ్డి,పల్లె శ్రీనివాస్ గౌడ్,అశోక్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణలో ఘన సేవలపై సత్కారం



**ప్రజాపక్షం/నందికొండ:** 37 సంవత్సరాల పాటు విద్యాశాఖలో ఉపాధ్యాయుడిగా సేవలందించి అనేక మంది విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పడిన వెంకటేశ్వర్ రెడ్డి తన ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించబడ్డారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.వెంకటేశ్వర్ రెడ్డి మారుమూల గ్రామంలో ప్రైవేట్ పాఠశాల స్థాపించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత కలిగిన వ్యక్తి అని ఆయన గుర్తుచేశారు. తరువాత, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా చేరి 24 సంవత్సరాల పాటు పలు పాఠశాలల్లో సేవలందుతూ విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల జాన్ రెడ్డి,పెద్దవూర మండల అధ్యక్షులు ఇరుమాది పాపిరెడ్డి, కార్యదర్శి దుర్గాప్రసాద్,అబ్బిడి కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ కంపెనీలు మద్దతు ధర కల్పించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పౌల్ట్రీ కంపెనీలు మద్దతు ధర కల్పించాలని లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇంజమూరి లక్ష్మణ్ హెచ్చరించారు.పౌల్ట్రీ కంపెనీలు తమ కమీషన్ మార్జిన్‌ని భారీగా తగ్గించడాన్ని నిరసిస్తూ చికెన్ వ్యాపారులు షాపులు మూసివేసి బుధవారం నల్లగొండ పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఇంజమూరి లక్ష్మణ్ మాట్లాడుతూ మార్జిన్ ఇవ్వకుండా పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని అన్నారు.తమ మార్జిన్‌ని గతంలో ఉన్న దానికంటే రూ. 20 వరకు తగ్గించాయని,దీనివల్ల షాపుల అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు పెంచిన కమీషన్ మార్జిన్ ని వెంటనే పునరుద్ధరించాలని,లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని పౌల్ట్రీ కంపెనీలను హెచ్చరించారు.ఈకార్యక్రమంలో చికెన్ వ్యాపారులు కనకయ్య,సలీం,యాకూబ్, చిన్న,గణేష్,శ్రీశైలం,లింగయ్య ఉన్నారు.






# వ్యాపారులు సహకరించాలి

**ప్రజాపక్షం/తిప్పర్తి:** అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తిప్పర్తి ఎస్ఐ శంకర్, ఆర్‌అండ్ బి ఏఈ గౌస్‌లు పేర్కొన్నారు.మండల కేంద్రంలో సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ పనుల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.9 కోట్లు కేటాయించగా,అదనంగా మరో రూ.6 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతమయ్యాయి.ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన విగ్రహావిష్కరణతో పాటు సుందరీకరణ పనులను పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ నేపథ్యంలో వ్యాపారస్తులు సహకరించాలని రోడ్డు సెంటర్ నుంచి 50 అడుగుల వరకు నిబంధనల ప్రకారం విస్తరణ పనులు జరుగుతాయని,అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

# గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోండి



**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రజాపాలన99 ప్రగతి ప్రణాళికలో భాగంగా నాంపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రామకృష్ణ శర్మ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించే గ్రామసభలను జయ జయ జయహే తెలంగాణ జననీ జయ గీతంతో ప్రారంభించాలని గ్రామ సర్పంచ్‌లకు సూచించారు. గృహజ్యోతి పథకానికి అర్హత పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, ఇది నిరంతర ప్రక్రియ అని వివరించారు.ఈసమావేశంలో తహసీల్దార్ గూగులోతు దేవసింగ్,డీటీ దోటి వెంకన్న,ఎంపీఓ మధు, హౌసింగ్ ఏఈ గణేష్, పీఆర్ ఏఈ హరీష్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, ఏపీఎం తదితర అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# బెల్లి జనార్ధన్ సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/నకిరేకల్:** మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్,ఫిలిం ప్రొడ్యూసర్,ట్రైనర్ బెల్లి జనార్ధన్ యాదవ్ సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.ఇటీవల మరణించిన జనార్ధన్ యాదవ్‌కు బుధవారం నిర్వహించిన దశదినకర్మ సంతాప సభలో పాల్గొన్న ఆయన, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి అకాల మరణం తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాసనేత, ఎంవి.గోనారెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామ సభలు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం (నేడు) ఉదయం 9 గంటల నుండి మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వి. రామచంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కానిస్టేబుల్ మృతి....



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం భువనగిరి మండలం తూక్కపూర్ గ్రామానికి చెందిన నరాల శంకర్ పోలీస్ కానిస్టేబుల్‌గా అంబర్‌పేట్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు ఇటీవల శనివారం వడపర్తి వద్ద ఆక్సిడెంట్ జరిగింది. హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించారు. చనిపోతు కూడ అవయవాలు దానం చేసి 10మందికి జీవితాన్ని ప్రసాదించాడని పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రాణం ఉన్నప్పుడు సేవ చేశావు చనిపోయిన తర్వాత కూడా అవయవ దానం చేసి పది మంది జీవితాల్లో వెలుగు నింపావు అని ప్రశంసిస్తున్నారు.

# దాసి సుదర్శన్ వర్ధంతి సభలో ఘన నివాళులు




ప్రజాపక్షం/నందికొండ:ప్రఖ్యాత కళాకారుడు,జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ జీవితం ఒక కాన్వాస్‌లాంటిదని మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షుడు బి. సాంబశివరావు అన్నారు.నాగార్జునసాగర్‌లోని దాసి సుదర్శన్ స్మారక చిత్రకళానిలయంలో ఆయన రెండవ వర్ధంతి సందర్భంగా బుధవారం సభ నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ దాసి సుదర్శన్ నాగార్జునసాగర్ ప్రాంతానికి చిరస్మరణీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి స్వతంత్రమ్మ,మోహన్ రాజు,కస్తూరి ప్రభాకర్, కార్టూనిస్ట్ నర్సింగ్, కవి రాజు, సమతా ప్రసాద్ మట్టి మనిషి పాండురంగారావు, బాలేశ్వర్, హరికృష్ణ, స్వతంత్ర, మున్నా, విష్ణుమూర్తి,తో పాటు అభిమానులు, మిత్రులు,కవులు,కళాకారులు పాల్గొన్నారు.

# కళాకారుల సంక్షేమం కోసం డిమాండ్

ప్రజాపక్షం/నకిరేకల్: కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ కోరారు. బుధవారం పట్టణంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో ప్రజా నాట్యమండలి మండల మహాసభ చిట్టిపాక విజయేందర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి ప్రజానాట్యమండలి వేదికగా నిలిచిందన్నారు.ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.ఈ సందర్భంలో మండల కమిటీ అధ్యక్షురాలుగా మేడ అంజమ్మ,ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి వెంకన్న,కార్యదర్శి చిట్టిపాక విజయేందర్,సహాయ కార్యదర్శి:మొగిలి మాధవి,సభ్యులు కోనేటి స్వరాజ్యం,వంటపాక సబిత,గుండ్లపల్లి రాధిక, జిల్లా శాంతి,పల్లె సంధ్యా,సీత, పుష్ప, జిల్లా లక్ష్మి,దామెర సైదులులను ఎన్నుకున్నారు.



# గిట్టుబాటు ధర చెల్లించని మిల్లర్లపై చర్యలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతులకు గిట్టుబాటు ధర చెల్లించని మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందించి అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా దాపురించిందన్నారు. ధాన్యం పెద్ద ఎత్తున విక్రయాలకు వస్తుందని మిల్లర్లు మూడు రోజులు క్వింటాకు రూ.2700 చెల్లించి రూ.2450కు తగ్గించడం సరికాదన్నారు. ఒకపక్క పెట్టిన పెట్టుబడులు రాక మరో పక్క సరిపడా యూరియా, నాణ్యమైన విత్తనాలు అందక తీవ్రంగా నష్టపోతున్నా అధికారులకు పట్టింపు లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు సరిపడా యూరియా, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ముత్యాల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న శ్రీమహాలక్ష్మీ యాగ ఉత్సవాలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మీమ యాగ ఉత్సవాలు ఘనంగా బుధవారం కొనసాగాయి. శరణాగతిగద్య అనుసంధానం, శ్రీలక్ష్మీ నారాయణఇష్టి యాగాలకు భక్తులకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజజీయర్‌సాస్వమి మాట్లాడుతూ అష్టైశ్వ్య ప్రాపిప్త, దారిద్ర్య నిర్మూలనకై ప్రత్యేక హోమపూజలు జరిపించినట్లు తెలిపారు. భక్తి శ్రద్దలతో శ్రీమహాలక్ష్మి అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో గందె రాము, బండారు కుశలయ్య, కర్నాటి రమేష్, చిలకల రవికుమార్, గుడిపాటి నాగేందర్, జీవీడీ ప్రసాద్, గందె సంతోషి, వెజెండ్ల మాధవి, సునంద, రమాదేవి, మంజుల, లీలారాణి, కల్యాణి, లక్ష్మి, సంధ్య, అలివేలు, చంద్రశేఖర్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాపడిపూజ



ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో అయ్యప్ప సన్నిధానంలో బుధవారం అయ్యప్ప జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో తుర్కపల్లి మండల్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య సన్నిధానం గురు స్వామి దేవరుప్పల మల్లేష్, సన్నిధానం అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతిచారి ముఖ్య అతితులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ యాదవ్, ధ్యాన బోయిన బొందయ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల, కళాశాల అభివృద్ధి పనులకు పలు ప్రతిపాదనలు సిద్ధం

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఉర్దూ మీడియం శిథిలమైన పాఠశాల కాళశాలలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఎంఎల్‌ఏ బాలునాయక్ సూచించారు. బుధవారం సంబంధించిన పాఠశాలను, కళాశాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చ చైర్మన్ జూవేరియా తబస్సుమ్, ఆలంపల్లి నరసింహా, వెంకటయ్యగౌడ్, నజీర్, మల్లారెడ్డి, పాపానాయక్, రాజునాయక్, సుర్గేందర్, గిరి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# మాద సోమయ్య మరణం సిపిఐకి తీరని లోటు

ప్రజాపక్షం/వలిగొండ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు మాద సోమయ్య మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటని వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అన్నారు చిన్నతనం నుండి పార్టీకి ఆకర్షితులై అనేక ఆందోళన పోరాటాలలో మాధ సోమయ్య పాత్ర అనేకమైనదని అన్నారు. వారి మరణం పట్ల సంతాప సానుభూతి వ్యక్తం చేస్తూ పార్థవదేహానికి ఎర్ర జెండా కప్పి జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలగందుల అంజయ్య, ఎల్లంకి మహేష్, పోలపాక యాదయ్య, సర్పంచ్ సామ సరస్వతి రాము రెడ్డి, ఉప సర్పంచ్ బడక శ్రీనివాస్, కట్ల యాదగిరి, బత్తుల బిక్షపతి, సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహ చారి, గుండెగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మీసేవ,బిల్లుల చార్జీలు పెంపు-కలెక్టర్ హెచ్చరిక

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత మీసేవ చార్జీలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.కలెక్టర్ వివరాల ప్రకారం,ఏ కేటగిరిలో 35 రూపాయలు ఉన్న మీసేవ చార్జీలు 62 రూపాయలకు,బి కేటగిరిలో 45 రూపాయలు ఉన్న చార్జీలు 80 రూపాయలకు పెంచబడ్డాయి.బిల్లుల చెల్లింపులో కూడా పెంపు జరుగగా,20 రూపాయల బిల్లులు 35,25 రూపాయల బిల్లులు 44, 30 రూపాయల బిల్లులు 53 రూపాయలకు పెంచబడ్డాయని ఆయన తెలిపారు.విద్యుత్ డిస్కం కంపెనీల చెల్లింపు ఛార్జీల విషయంలో, 200 రూపాయల వరకు 2 నుంచి 4 రూపాయలు, 2011000 రూపాయల బిల్లులకు 5 నుంచి 9 రూపాయలు,10012500 రూపాయల బిల్లులకు 10 నుంచి 18 రూపాయలు, 2500 రూపాయలకు పైబడిన బిల్లులకు 25 నుంచి 44 రూపాయల వరకు పెంపు జరిగిందని కలెక్టర్ వివరించారు.మీ సేవ నిర్వహకులు పేర్కొన్న చార్జీలకు మించి వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిచారు.

# అయ్యప్ప స్వామి పూజలు



ప్రజాపక్షం/నకిరేకల్ :కట కలియుగ దైవం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఉత్తరా నక్షత్రం జన్మదినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది. మండల కేంద్రంలోని శ్రీ సాయి మణికంఠ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్, మాజీ ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య దంపతులు,ఆలయ గురు స్వామి పూల స్వామి,పూజారి కొటారు సత్యనారాయణ శర్మ, కమిటీ సభ్యులు,ఉపాధ్యక్షులు,వార్డు సభ్యుడు ఏనుగు సైదులు,బజ్జూరి యాదయ్య,చిక్కుల బుచ్చిబాబు,రాపోలు విజయకుమార్‌లు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారం



ప్రజాపక్షం/నకిరేకల్ : ఆదర్శవంతమైన, నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని స్థానికులు,విద్యాకర్తలు బుధవారం శ్రీవాణి నేతృత్వంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బాబాసాహెబ్ గూడెం ముందస్తు ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో చోటు కట్టిన ఈకార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు శ్రీవాణి తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ విజయ్ కుమారి, మాజీ వార్డు సభ్యులు వొటెపాక సరోజ్ శ్రీను,పాఠశాల ఉపాధ్యాయురాలు పారిజాత,అంగన్వాడి టీచర్ లతీపా,స్థానికులు గద్దపాటి నరసింహ,ముజిబ్ నాయక్,గద్దపాటి భరత్ కుమార్, గద్దపాటి రమేష్,సళ్ళోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/నకిరేకల్ : పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని నెల్లిబండ సర్పంచ్ ఆడెపు రాఘవులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ గా పశువులకు ఏ యే వ్యాధులు వస్తాయో తెలుసుకొని వాటికి ముందస్తుగా తగిన చికిత్స చేయించడం మంచిదన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి జే. రామ్ రెడ్డి,ఎల్‌ఎస్ ఏ భానుచందర్,సిబ్బంది దుర్గాప్రసాద్,రైతులు పాల్గొన్నారు.